ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
సోమవారం 15-11-2010
సంపుటి : 17 సంచిక : 315

# యశోదలో సైలెండోస్కోపిపై అంతర్జాతీయ వర్క్‌షాప్

ప్రజాశక్తి - కాచిగూడ

యశోద ఆసుపత్రిలో చెవి, ముక్కు, గొంతు (ఇఎన్‌టి) విభాగం, అసోసియేషన్ ఆఫ్ ఒటోలారింగాలజి ఆఫ్ ఇండియా(ఎఒఐ) హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో యూరోపియన్ సియల్ ఎండోస్కోపి ట్రెయినింగ్ సెంటర్(ఇఎస్‌టిసి) సహకారంతో దక్షిణ భారత దేశంలో తొలిసారి సైలెండోస్కోపిపై అంతర్జాతీయ వర్కుషాప్‌ను ఆదివారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫ్రాన్సిస్ మార్చల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యశోద ఎమ్డీ జిఎస్‌రావు మాట్లాడుతూ సైలెండోస్కోపిపై అవగాహన పెంచడమే ఈ వర్కుషాపు ముఖ్య ఉద్దేశమని అన్నారు. అత్యున్నత వైద్య ప్రమాణాలను అందించటానికి యశోద ఆసుపత్రి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం యశోద ఇఎన్‌టి విభాగాధిపతి డాక్టర్ దస్‌దయాళ్ మాట్లాడుతూ ప్రతి 10వేల మందిలో ఒకరు లాలాజల గ్రంధుల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. సైలెండోస్కోపి పద్ధతి ద్వారా రోగి త్వరితగతిన కోలుకోవటమేకాక ఆరోగ్యస్థితి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. గతంలో ఎక్స్‌రే అల్ట్రాసౌండ్, సిటీస్కాన్, పాలియోగ్రఫీ, ఎంఆర్, పాలియోగ్రఫీ వ్యాధులను కనుగొనుటకు ఉపయోగించేవారు.




సైలెండోస్కోపిపై వర్కుషాప్‌లో పాల్గొన్న ప్రముఖులు